# స్థానికులకు ఉద్యోగావకాశాలు

**ఉలవపాడు పెన్ పవర్, ఆగస్టు 19:**

భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న సోలార్ మాడ్యూల్ తయారీ సంస్థల్లో ఒకటైన ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్, స్థానిక యువత, ప్రాజెక్ట్ కు భూములు సమకూర్చిన కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. పరిశ్రమ అభివృద్ధి కోసం తమ భూములు ఇచ్చిన కుటుంబాలకు కృతజ్ఞతగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, సమీప గ్రామాల నైపుణ్యం కలిగిన యువతకు ప్రాధాన్యాన్ని ఇవ్వాలని సంస్థ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, కందుకూరు సబ్ కలెక్టర్ దమేర హిమ వంశీ హాజరు కానున్నారు అని నిర్వాహకులు తెలిపారు.

పెన్ పవర్
ప్రకాశం

## ఆర్థిక భారం ఉన్న అభివృద్ధి పథంలో నడిపిస్తున్న

# నాయకుడు చంద్రబాబు

### తీర ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### రూ. 2.45 కోట్లతో

### నూతన బీటీ రోడ్డుకు భూమిపూ

**ఉలవపాడు పెన్ పవర్, ఆగస్టు 19**

అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే ఉందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. నియోజకవర్గంలోని తీర ప్రాంత అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీలో నాబార్డ్ నిధులు రూ. 2.45 కోట్లతో నిర్మించనున్న కరేడు ర్యాంపు నుండి రామాయపట్నం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ









పనులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో ఒక్క కొత్త ఆర్%ఇ%బి రోడ్డు గానీ, పంచాయతీ రోడ్డు గానీ నిర్మించిన దాఖలాలు లేవని రోడ్లపై ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన అనుభవించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రజల ప్రయాణ సౌకర్యార్థం రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం అని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసినప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, రైతుల కోసం అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. అంతకుముందు, కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు కరేడు గ్రామస్థులు, నాయకులు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కాంట్రాక్టర్ గల్లా శ్రీనివాసరావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, రాంబాబు, మెట్ట శ్రీనివాస్ రెడ్డి, జెట్టి సుబ్బరామిరెడ్డి, బాల మురళి, వాయల శీను, వెంకట్రామిరెడ్డి, గొల్లపోతు యానాది, బెల్లం కృష్ణమోహన్, సుదర్శి శ్రీను, బ్రహ్మారెడ్డి, అమరనేని హరిబాబు, అమ్మనబ్రోలు రమేష్, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ఆర్%ఇ%బి అధికారులు పాల్గొన్నారు.

## వాతావరణంలో వేడి వాయువుల తగ్గింపుపై మాగుంట ప్రశ్న



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 19**

దేశంలో వాతావరణంలో వేడి వాయువుల (ఉద్గారాలు) తగ్గింపుపై సర్వే, పథకాలు, నిధులు, తప్పు చేసిన కంపెనీలు, శిక్షలు, అవగాహనా సదస్సులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నించారు. కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల శాఖల సహాయక మంత్రి, కీర్తి వర్ధన్ సింగ్ సమాదానమిస్తూ ... యునైటెడ్ నేషన్స్ ఫ్రేంవర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ లో భారతదేశం సభ్యత్వం కలిగినందున, వాతావరణ మార్పుల గురించి ద్వైవార్షిక నివేదికలను పంపిస్తుందని, భారతదేశం 2020 లో పంపిన 4 వ నివేదిక ప్రకారం, ఉద్గారం /వేడి వాయువు 2,436 మిలియన్ టన్నులు వుండగా, 2019 లో 2,646 మిలియన్ టన్నులు ఉన్నదని తెలిపారు. దేశంలో విధ్యుత్ ప్లాంట్లు, కర్మాగారాలు, కార్లు విడుదల చేసే వేడి వాయువులను ఎదుర్కొనేదానికి ప్రభుత్వం నేషనల్ ఆక్షన్ ప్లాన్ ఆన్ క్లైమేట్ చేంజ్ ద్వారా నిర్దిష్ట ప్రాంతాలలో సౌర శక్తి, మెరుగైన శక్తి సామర్థ్యం, నీరు, వ్యవసాయం, హిమాలయ పర్యావరణ వ్యవస్థ, స్థిరమైన ఆవాసాలు, హరిత దేశం, మానవ ఆరోగ్యం, వాతావరణ మార్పులపై జ్ఞానం గురించి అనేక జాతీయ కార్యక్రమాలను అమలుచేస్తాయని, రాష్ట్రాలు వాటి ప్రణాళికలను తయారు చేసుకొంటాయని తెలిపారు. వాతావరణ మార్పు అనేది ప్రపంచ వ్యాప్త సమస్య అని, ముఖ్యంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలు ఆలోచన లేమీతో మితిమీరిన చారిత్రిక మరియు ప్రస్తుత ఉద్గారాలు కలుగుజేస్తున్నాయని, కాని 1850 నుండి 2019 వరకు ప్రపంచంలో విడుదల చేసే బొగ్గుపులుసు వాయువులో ప్రపంచ జనాభాలో 17 శాతం కలిగిన భారతదేశం కేవలం 4 శాతం మాత్రంకే విడుదల చేస్తుందని తెలిపారు. పర్యావరణ అవగాహన పెంపుకు పలు పర్యావరణ సంస్థలు ద్వారా కార్యక్రమాలను వాతావరణ మార్పుల శాఖ అమలు చేయుచున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.**

**పోలీసుల నియమనిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.**

**మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.**

**కొమరోలు ఎస్సై నాగరాజు సూచనలు, సలహాలు ,హెచ్చరికలు.**




**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 19**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే భక్తులు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తెలిపారు. మండపాలు ఏర్పాటు, మైక్ సెట్, విద్యుత్ సౌకర్యం తదితర వాటికి పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన తెలిపారు. మండపాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యుల పూర్తి సమాచారం ఇవ్వాలని ,ఎన్ని రోజుల పాటు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారో ముందస్తుగా తెలియజేయాలని, అందుకు అన్ని వివరాలతో కూడిన లిఖిత పూర్వక సమాచారాన్ని పోలీసు స్టేషన్లో సమర్పించాలని ఆయన కోరారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా విగ్రహాన్ని ధ్వంసం చేసే దురుద్దేశం సంఘటనలను, అందుకు సంబంధించి గొడవలకు దారి తీసే వారిని గుర్తించి కఠిన చర్య తీసుకునేందుకు దోహదపడతాయని ఎస్ఐ తెలిపారు. వినాయక మండపాలలో రాత్రి వేళల్లో సభ్యులలో ఒకరు తప్పనిసరిగా కాపలాగా ఉండాలని, విగ్రహాన్ని ఏర్పాటు చేసే గ్రామానికి సంబంధించిన మహిళా పోలీస్ కు పూర్తి సమాచారం అందించాలన్నారు.

వినాయక విగ్రహం నిమజ్జనం రోజున లేదా మధ్యకాలంలోనైనా డీజే సౌండ్స్ పెట్టడం, మద్యం తాగి గొడవలకు కారకులు కావడం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా రాజకీయ రంగు పులిమి గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే అలాంటి వారిపై వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడమే కాకుండా, అందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. కావున వినాయక మండపాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసుల సూచన సలహాలు నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

## వ్యవసాయ అవసరాలకు యూరియా ఉపయోగించాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

**- జిల్లాలో యూరియా వినియోగంపై డిఎస్ఓ, ఇండస్ట్రీస్, లేబర్, ఎక్సైజ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిటిసి, విజిలెన్స్ అండ్ ఫోర్స్మెంట్, పోలీస్, అగ్రికల్చర్ అధికారులతో కమిటీ ఏర్పాటు**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 19**

జిల్లా కు కేటాయించిన యూరియాను వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగించకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళవారం ఒంగోలులోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో యూరియా వినియోగం పై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా వినియోగంపై డిఎస్ఓ, ఇండస్ట్రీస్, లేబర్, ఎక్సైజ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిటిసి, విజిలెన్స్ అండ్ ఫోర్స్మెంట్, పోలీస్, అగ్రికల్చర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా వ్యవసాయానికి కాకుండా వేరేదానికి ఉపయోగించారా అనేది కనిపెట్టాలని, ఇందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా తనిఖీలు నిర్వహించి సమగ్ర నివేదిక అందించాలన్నారు. పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసుకుని ఎడి.బి.ఎల్.యు యూనిట్లను తనిఖీలు చేయాలన్నారు. పరిశ్రమ, కార్మిక విభాగాలు, కాలుష్య బోర్డుతో సమన్వయం చేసుకుని ప్లైవుడ్/రెసిన్ యూనిట్ల తనిఖీలు చేయాలని, పరిశ్రమ, కార్మిక విభాగాలు, కాలుష్య బోర్డుతో సమన్వయం చేసుకుని పెయింట్స్/వార్నిష్ యూనిట్ల తనిఖీలు చేయాలని ఆదేశించారు. సరిహద్దు రాష్ట్రాలకు సబ్సిడీ యూరియాను, ఎరువులను అనధికారికంగా తరలింపును నిరోధించడానికి విజిలెన్స్, రవాణా, పోలీసు శాఖల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంత యూరియా కేటాయించారు, ఎంత పంపిణీ చేశారు. తదితర వివరాలకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు. జిల్లాకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఏప్రిల్ నుంచి ఆగష్టు నెల వరకు 54,468 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఈ ఏడాది ఏప్రిల్ కు జిల్లా లో 27,111 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వుండగా, ఇప్పటి వరకు జిల్లా కు 34,051 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఇప్పటి వరకు 30,565 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించగా, ఇంకా జిల్లా లో 30,597 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, డిటిసి సుశీల, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, లేబర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సంఘం అభివృద్ధి

**- ది ఒంగోలు ఫోటో**

**- వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దగ్గుపాటి వెంకట్రావు**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

సభ్యుల సమిష్టి కృషితో సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుందామని, అందరి సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడదామని ది ఒంగోలు ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దగ్గుపాటి వెంకట్రావు పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఒంగోలు నగరంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ది ఒంగోలు ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు గుప్తాస్ స్క్వేర్ లో నిర్వహించిన వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకల్లో పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, శాస్వకోశ నిపుణులు డాక్టర్ మహమ్మద్ జహంగీర్ సుల్తాన్, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ కె.వెంకట హరీష్ కుమార్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు పోస్టల్ బీమా, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ పత్రాలను, ఫోన్ పే స్కానింగ్ బాక్స్ లను అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ దొడ్డా చంద్రశేఖర్, ట్రెజరర్ నబీరసూల్, గౌరవ సలహాదారులు ఉదయ్ హరి, ఉపాధ్యక్షుడు ఉప్పుటూరి చంద్రశేఖర్, ప్రసాద్, రమణ మాధవరావు, సురేష్, శ్రీను తదితరులు;పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

**మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి**



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 19**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం నాడు మండలంలోని తలమల్ల, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అలాగే రైతులు సాగు చేస్తున్న పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కౌలు రైతులు తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలు పొందాలని వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించిన తెలుగుదేశం నాయకులు

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 19**

మండలంలోని మాదాలవారిపాలెం సహకార సంఘం అధ్యక్షులుగా నియమితులైన వై వెంకటేశ్వర రెడ్డి ని తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం నాడు వెంకటేశ్వర రెడ్డి ని కలసిన తెలుగుదేశం నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోళ్ళా శ్రీను, మాజీ వార్డు సభ్యులు వెలుగులు వెంకటేశ్వర్లు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు, అలాగే అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.



# సకాలంలో రైతులకు ఎరువులు సరఫరా జరగాలి

**- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో సరఫరా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై, తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో సరఫరా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ మరియు దాని అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధిరేటే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకొని అందుకనుగుణంగా లక్ష్య సాధనకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుకు ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచేలా తదనుగుణంగా అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఏ పంట ను, ఏ ఏ ప్రాంతంలో ప్రోత్సహించవచ్చునో సమగ్రంగా పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. నానో యూరియా వినియోగం పెరిగేలా రైతులను ప్రోత్సహించేలా క్షేత్ర స్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తొలుత ఉద్యాన శాఖ ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి మంచి అవకాశం ఉందని, అందుకనుగుణంగా ఉద్యాన శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రోటెన్షియల్ ఏరియాను గుర్తించి ఉద్యాన పంటల అభివృద్ధి పై రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి కి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా ప్రణాలికలు రూపొందించి అందుకనుగుణంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశుగ్రాసం పంపిణీ, పశు భీమా లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు జిల్లా లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి కి చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబం రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు వారి సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 250 ఎకరాల్లో మల్బరీ ప్లాంటేషన్ చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించడమైనదని జిల్లా సెరికల్చర్ అధికారి, జిల్లా కల్లెకర్ కు వివరించారు. జిల్లా లో పట్టుపరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టడంతో పాటు నిర్దేశించిన లక్ష్యం సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, సెరికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లా లో సుక్ష్మ సేద్యం విధానాన్ని మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, పశుసంవర్ధక శాఖ జెడి రవి కుమార్, మత్స్య శాఖ జెడి శ్రీనివాస రావు, పకృతి వ్యవసాయ అధికారి సుభాషిణి, మార్క్ఫెడ్ అధికారి హరికృష్ణ, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్, ఎపిఎంఐపి పిడి శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖల క్షేత్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

**- జాయింట్ కలెక్టర్లకు సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి సూచన**






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం ఉదయం పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, కాస్ట్ సుమోటో డ్రైవ్, జాయింట్ ఎల్పీఎం, అటవీ భూముల సమస్యలకు పరిష్కారం, అన్నదాత సుఖీభవ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజముద్రతో తయారు చేసిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో చేపట్టిన రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్లకు సూచించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సంబంధించి, అటవీ భూములకు సంబంధించి జాయింట్ ఎల్పీఎం సమస్యలకు పరిష్కారం చూపేలా జాయింట్ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండ జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అక్రమ నీటి కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలి

**మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి**



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 19**

పొదిలి పట్టణంలోని ప్రజలు అక్రమ నీటి కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలని మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి కోరారు. మంగళవారం నాడు ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ అక్రమ నీటి కనెక్షన్లు కలిగి ఉన్నవారు వారం రోజుల్లోగా మునిసిపాలిటీకి నిర్ణీత ఫీజు చెల్లించి, తమ అక్రమ కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ నారాయణరెడ్డి సూచించారు. గతంలో నీటి కనెక్షన్ కోసం మున్సిపాలిటీకి పదివేల 500 రూపాయలు ఫీజుగా చెల్లించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రజల సౌకర్యార్థం ఫీజును 6000 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. శాసన సభ్యుల సూచన మేరకు మునిసిపాలిటీకి నీటి కనెక్షన్ దారులు కేవలం 6000 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉందన్నారు. అందువల్ల ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగ పరుచుకోవడం ద్వారా, మునిసిపాలిటీకి ఆదాయం చేకూర్చడం వల్ల, పట్టణ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా కమిషనర్ నారాయణరెడ్డి కోరారు. వారం రోజుల గడువు దాటితే అక్రమ కనెక్షన్లను ఎటువంటి నోటీసు లేకుండా తొలగించబడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాల్సిందిగా కమిషనర్ నారాయణరెడ్డి చెప్పారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

**పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ.**

**ఏవో షేక్ మహమ్మద్.**





**పెన్ పవర్ ,కంభం ఆగస్టు 19:**

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు కంభం మండల వ్యవసాయ అధికారి షేక్. మహమ్మద్ నల్లకాలువ నర్సిరెడ్డి పల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినారు. అన్నదాత సుఖీభవ రాని వారు ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.పంటల భీమా ప్రీమియం చెల్లింపునకు ఈ నెల 31వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఆ తర్వాత ప్రత్తి కొర్ర పంటను పరిశీలించి సూచనలు చేశారు. పొలంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కు నీరు నిలిస్తే. బయటకు తీసివేసి 20 కేజీ ల యూరియా మరియు 10 కేజీలపొటాష్ లను ఎకరానికి వేయాలని, లేదా 19.19.19 పొటాషియం నైట్రేట్ 1 కేజీ ఎకరానికి పిచికారీ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వి ఏఏ లు ప్రశాంత్, సాయి రైతులు పాల్గొన్నారు.

# సగిలేరు వాగుకు జల కళ

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 19**

గిద్దలూరు మండలంలోని సగిలేరు వాగుకు వరద నీరు మంగళవారం పోటెత్తింది. కొద్దిరోజులుగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగింది. దిగువమెట్ట సమీపంలో సగిలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో అధికారులు అప్రమత్తమై వాగుల వద్దకు ఎవరు వెళ్ళవద్దని తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. దాదాపు 3సం.. తర్వాత సగిలేరు వాగు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నా.



# ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా పై శిక్షణా కార్యక్రమం









**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమం పై ఒంగోలు కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.యస్ హాలులో జిల్లా కలెక్టరు ఎ. తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా అధికారుల సమక్షంలో ఎం.పి.డి.ఓ., ఎం.ఇ.ఓ., డి.ఆర్.డి.ఎ-ఎ.పి.యం., డి.డబ్ల్యు.యం.ఎ- ఎ.పి.ఓ., నగరపాలక కమీషనర్లు, సిటీ మిషన్ మేనేజర్లకు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమము మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, ఉల్లాస్- అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, దీనికి సంబందించి సంబంధిత జిల్లా అధికాలందరూ తమ సహకారం, తోడ్పాటు అందించాలని తమ ప్రసంగంలో కోరారు. 15-59 సం? ల మధ్య నిరక్షరాస్యులైన వయోజనులకు ఉద్దేశించిన సాంకేతికత, వయోజన విద్య అందుబాటులోకి తెచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో స్వచ్ఛంద బోధకులుగా కనీసం 10వ తరగతి విద్యార్హత గల వారు ఎవరైనా సరే 10 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయవలసి ఉంటుందని చెప్పారు. ఇది స్వచ్ఛందంగా జరిపే కార్యక్రమమని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ బి. వెంకాయమ్మ మాట్లాడుతూ, నిరక్షరాస్యులైన యస్.హెచ్.జీ మహిళలకు ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము ఒక వరమని పేర్కొన్నారు. జెడ్.పి., సి.ఇ.ఓ ఎం.పి.డి.ఓ లకు., డి.ఆర్.డి.ఎ., పి.డి. ఎ.పి.యం లకు, మెప్మా పి.డి. సి.యం.యం., సి.ఓ., ఆర్.పి లకు, డ్వామా పి.డి. ఎ.పి.ఓ లకు, డి.ఇ.ఓ గారు ఎం.ఇ.ఓ లకు ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము గ్రామ స్థాయిలో విజయవంతం అగుటకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు బి.జగన్మోహన రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారులు మరియు గణాంక అధికారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ వేడుకలకు ఆహ్వానం

*ముత్యాల వెంకట సుబ్బారెడ్డి*



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29 తేదీ లలో వినాయక చవితి వేడుకలు నిర్వహించనున్నట్లు మాజీ జెడ్పిటిసి ముత్యాల వెంకట సుబ్బారెడ్డి లక్ష్మీదేవి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి పండుగ వేడుకలను జరుపుకొనుటకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మా గ్రామంలో గణపతి ఆలయం నిర్మించిన తరువాత తొలి పండుగ కావడంతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు ఆగస్టు 27 న పంచామృత అభిషేకం, ప్రత్యేక గణపతి పూజ, అర్చన, సాయంత్రం సత్య హరిచంద్ర నాటకం 28 న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం ఆర్కెస్ట్రా 29 న గణపతి హోమం, స్వామివారి లడ్డు, కలశం పాటలు అనంతరం స్వామివారి ఊరేగింపు తదుపరి నిమజ్జనం కార్యక్రమం సాయంత్రం భరతనాట్యం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు అలాగే పండుగ మూడు రోజులు అన్నదాన కార్యక్రమం నకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు గ్రామస్తులు, భక్తులు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా వేడుకలకు విచ్చేసి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని కోరారు.

## వినాయక విగ్రహానిక ఏర్పాటుకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**సేఫ్టీ డైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ షేక్షావలి**





**పెద్దదోర్నాల పెన్ పవర్ ఆగస్టు 19**

మండల పరిధిలోని అయినముక్కల దాసరి కాలనీలో రాబోయే వినాయక చవితి పర్వదినాన పురస్కరించుకుని విగ్నేశ్వరుని ప్రతిమను ప్రతిష్టించేందుకు స్థానిక యువత సన్నాహాలు ప్రారంభించారు. ప్రతిమ ఏర్పాటుకు కావాల్సిన నిధుల సేకరణలో భాగంగా, పెద్దదోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు, వై ఎస్ ఆర్ సి పి పార్టీ టీఎన్టియుసి అధ్యక్షులు షేక్ షేక్షావలి గారు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన షేక్షావలి సమాజంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ముందుకు రావాలి. ఇలాంటి శుభకార్యాలకు సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంలో దాసరి కాలనీ యువత ప్రత్యేకంగా అభినందిస్తూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఆర్థిక సహాయం అందించిన షేక్ షేక్షావలి నిజమైన ప్రజాసేవకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర ప్రతిమ ఏర్పాటు కమిటీ సభ్యులు సాయి, శివ, బన్నీ, మల్లికార్జున, శ్యామ్, రిషి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి న్యాయస్థానాలలో పోస్టుల భర్తీకి పరీక్షలు

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం వివిధ న్యాయస్థానాలలో ఖాళీగా ఉన్న స్టెనోగ్రాఫర్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, ఫీల్డు అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, కాపీయిస్టులు, డ్రైవర్లు, రికార్డు అసిస్టెంట్లు, ప్రాసెస్ సర్వర్లు, ఆఫీసు సబార్డినేట్లు పోస్టుల భర్తీకి పరీక్షల నిర్వహణ బుధవారం నుంచి ప్రారంభం అవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 24వ తేదీవరకు జరుగుతాయి. పరీక్షలను పూర్తిగా, పారదర్శకంగా నిర్వహించేందుకుగాను జిల్లాలోని ఒంగోలులో నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సొసైటీ యాక్షన్ ఇండియా (మామిడిపాలెం) బ్రిలియంట్ కంప్యూటర్స్ (భాగ్యనగర్- కేబీ రెస్టారెంట్ ఎదురుగా), రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్(వల్లూరు), కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (మార్కాపురం), డాక్టర్ శామ్యూల్ జార్జి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (మార్కాపురం)లను ఎంపికచేశారు. కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించే ఈ పరీక్షలు 3 షిఫ్టులలో జరుగుతాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9గంటలనుంచి 10.30 గంటలవరకు, రెండవ షిఫ్టు మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2గంటల వరకు, మూడవ షిఫ్టు సాయంత్రం 4గంటలనుంచి 5.30 గంటలవరకు నిర్వహిస్తారు. పరీక్ష ప్రారంభానికి పావుగంట ముందు వరకే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితులలోను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. ఉమ్మడి ప్రకాశం జిల్లావ్యాప్తంగా 6948 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికారిక వెబ్సైట్లో అభ్యర్థులు తమతమ హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకునేలా అవకాశం కల్పించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ వెంట హాల్టిక్కెట్ తోపాటు అందులో సూచించిన ఫోటో గుర్తింపు కార్డు తీసుకువెళ్ళాల్సి ఉంటుంది. సైనోగ్రాఫర్ గ్రేడ్ 3, కాపీయిస్టులు, డ్రైవర్లు, టైపిస్టులు వారి వారి విభాగాలకు నిర్వహించిన పరీక్షలలో విజయవంతమైన వారిని స్కిల్ టెస్టుకు పిలుస్తారు. అంతే తప్ప ఏ ఒక్క విభాగానికి ఇంటర్వ్యూ ఉండదు. పరీక్షలు పూర్తిగా మెరిట్ ఆధారితంగా జరుగుతాయి. కనుక పుకార్లను నమ్మవద్దు. ఉద్యోగం కోసం ఎటువంటి వారికి కూడా డబ్బులు చెల్లించడం, ప్రలోభాలకు గురికారాదు. హాల్ టిక్కెట్ల డౌన్లోడ్లో ఏవైనా సాంకేతికపరమైన లోపాలు ఉంటే -సహాయం కోసం 08632372752కి కాల్ చేయగలరు. లేదా మెయిల్ ఐడిను సంప్రదించవచ్చు. శాంతియుత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి పిలుపునిచ్చారు.

## ఓక్లాండ్ విశ్వవిద్యాలయంతో క్విస్ ఒప్పందం

### - అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించే దిశగా అడుగులు

### - విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, గ్లోబల్ స్థాయిలో అధునాత విద్యను అందించే విధంగా క్విస్ మరో మైలు రాయిని చేరు కుంది. అమెరికాలోని మిచిగాన్ లో ప్రముఖ ఓక్లాండ్ విశ్వవిద్యాలయం, క్విస్ విద్యాసంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరిగినట్లు యాజమాన్యం తెలియజేసింది. ఈ మేరకు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఓక్లాండ్ విశ్వవిద్యాల యంలోని డెసిషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ విభాగం చైర్ ప్రొఫెసర్ డాక్టర్ విజయన్ సుగుమారన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. క్విస్ కి చెందిన విద్యార్థులు ఓక్లాండ్ లో జరిగే ఆర్టికల్ ప్రోగ్రామ్ లో, ముఖ్యంగా బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో ప్రోగ్రామ్ లో పాల్గొనేందుకు ఉపయోగపడుతుంది. ఏటా దాదాపు 20 మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనవచ్చు. దీని ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి కోర్సులు, సర్టిఫికెట్లు రావడమే కాకుండా గ్లోబల్ గా కూడా గుర్తింపు లభించనుంది. ఇలాంటి ఒప్పందాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో క్విస్ విద్యాసంస్థలు ఎప్పుడు ఉంటాయని ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు. ఈ ఎంవోయూ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ప్రొఫెసర్ జాఫర్ పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోకరమైన ఎంవోయూ ఇది అని ఆయన అభిప్రాయపడ్డారు.

## నల్లమడుగుల, శీలంవారిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి పి మధుబాబు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగష్టు 19**

అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కొత్తగా నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందని వ్యవసాయ అధికారి పి. మధుబాబు అన్నారు మండలంలోని నల్లమడుగుల మరియు శీలంవారిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పి మధుబాబు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కొత్తగా నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందని రైతులు నీ పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 20 లోపు సంప్రదించాలని కోరారు ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, క్రాఫ్ ఇన్సూరెన్స్ ( ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన) లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్స్ కు ప్రీమియం కట్టుకోవచ్చని, రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5 పంటలకి ఆగష్టు 31 వరకు అవకాశం ఉందని తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకానికి అరత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు యన్. రమేష్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సైనికులకు లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

అర్హులైన వారికి న్యాయ సేవలు మరింత చేరువ చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి సూచనల ప్రకారం బుధవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి అన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పదవి విరమణ చేసిన సైనికులు, సైనిక అధికారులు ఏదైనా న్యాయపరమైన సమస్య ఎదురైనప్పుడు లీగల్ ఎయిడ్ క్లినిక్ లో ఉన్న న్యాయవాదిని, న్యాయ సేవా సహాయకులను సంప్రదించి సమస్య ను పరిష్కరించుకోవాలని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఉచిత న్యాయ సహాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అర్హులైన వారు ఉచితంగా న్యాయవాది నియమించుకొని న్యాయస్థానాలలో కేసును నడిపించుకోవచ్చని తెలిపారు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ లో సభ్యులుగా న్యాయవాది ధనలక్ష్మి, న్యాయ సేవా సహాయకులు పెంటల శ్రీనివాసరావు ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పద్మావతి, చీఫ్ లీగల్ ఐడి డిఫెన్స్ కౌన్సిల్ జి. రవిశంకర్, సీనియర్ న్యాయవాదులు సరళ, లక్ష్మీ కుమారి, శ్రీనివాసరావు, సుబ్బారావు, వీర రాఘవులు, ఈశ్వరరావు, గ్రేస్ కుమారి, న్యాయ సేవ సహాయకులు ఆంజనేయులు, సతీష్ పాల్గొన్నారు.

## 20వ తేదీ కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 19**

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం ఈనెల 20వ తేదీ బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నామని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డి చంద్రశేఖర్, శాంతి తెలిపారు. సమావేశానికి డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించ నుండగా ముఖ్య అతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమరోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య పాల్గొంటారని వారు తెలిపారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలు ఆరోగ్యం కేంద్ర పనితీరు, రోగులకు అందిస్తున్న మెరుగైన సేవలు, సౌకర్యాలు తదితర వాటిపై చర్చిస్తారని వారు తెలిపారు. కావున కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమావేశానికి హాజరుకావాలని వారు కోరారు.

## నల్లగుంట్ల. కొర్రపోలు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం






**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 19**

మండలం లోని నల్లగుంట్ల మరియు కొర్రపోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ. సాగు చేసిన మొక్కజొన్న పంట ను క్షేత్ర సందర్శన చేసి రైతులకు మొక్క జొన్న పంట లో ఎరువుల యాజమాన్యం మరియు సస్య రక్షణ చెర్యలు గురించి రైతులకు తెలియజేయడము జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలువుతున్న ఈ-పంట డిజిటల్ సర్వే, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ కౌలు రైతులకు కౌలు కార్డులు గురించి రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ శేఖర్ గారు, గ్రామ వ్యవసాయ సహాయకులు మాధురి, రైతులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఒంగోలు కళా ఉత్సవాలు ప్రారంభం

**హాజరుకానున్న సినీ రంగ ప్రముఖులు**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 19**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని నేటి నుండి 24వ తేదీ వరకు ఒంగోలులో ఒంగోలు కళా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్ సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం ఒంగోలు పివిఆర్ హైస్కూల్ ఆవరణలో కళ ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్ ను ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్యలు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్ రామకృష్ణ, విజయవాడ బుక్ ఫెస్టివల్ అధ్యక్షులు మనోహరనాయుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారుల ఆటపాట మాట కార్యక్రమం స్థానిక సిబిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో సాయంత్రం 6:00 నుండి ప్రారంభమవుతాయని రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని వారు తెలిపారు. వందేమాతరం శ్రీనివాస్, గోరేటి వెంకన్న, నల్లూరి వెంకటేశ్వర్లు, తమ్మారెడ్డి భరద్వాజ, జయరాజు, బాబ్జి, మాదాల రవి, మద్దినేని రమేష్ తదితర సినీ రంగ ప్రముఖులు ప్రజా వాగ్గేయకారుడు ఏపూరి సోమన్న, నూక తోటి శరత్ తదితర ప్రజా కళాకారులు రచయితలు పాల్గొంటారని వీరితో పాటు అనేకమంది ప్రజానాట్యమండలి కళాకారుల నాటికలు అనేక విప్లవ గేయాలకు డ్యాన్సులు స్కిట్లు ప్రదర్శించబడతాయని వారు తెలిపారు. నేడు సమాజం ఎదుర్కొంటున్నటువంటి అనేక ప్రజా సమస్యలను ఇతివృతంగా తీసుకొని నూతన కళారూపాలను తయారుచేసి ప్రదర్శించబోతున్నామని వారు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జంగాల అజయ్ కుమార్, తదితరులు పాల్గొని సందేశాలు ఇస్తారని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

## 20వ తేదీ పోసుపల్లి, మొట్టుపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత.

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 19**



కొమరోలు మండలం రెడ్డి చర్ల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని పోసు పల్లె, మొట్టుపల్లి గ్రామాలకు ఈనెల 20వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని కొమరోలు విద్యుత్ శాఖ ఏ ఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా కొమరోలు మండలంలో అమలు జరుగుతున్న కొత్త లైన్ల ఏర్పాటు పనులలో భాగంగా ఈనెల 20వ తేదీ పోసుపల్లి ,మొట్టుపల్లి గ్రామాల పరిధిలో కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అందువల్ల సదరు రెండు గ్రామాలకు బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా ఆయన చెప్పారు. కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని శ్రీనివాసులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం








**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 19**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు ఐటి కోర్ ఇన్స్ట్రక్టర్ వి.సూర్యనారాయణ మంగళవారం ఒంగోలులోని క్వీజ్ ఇంజినీరింగ్ కాలేజీ లో విద్యార్ధులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాల గురించి తెలియజేయాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం, కొరియర్ పేరుతో మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, తక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, తదితర సైబర్ నేరాలపై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. మొదటగా ఎవరు కూడా వారి డబ్బులను ఊరకనే ఇవ్వరనే విషయాన్ని గుర్తించాలని, అత్యాశలకు పోకూడదని, ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి తెలియజేసి వారికి అవగాహన కలిగించి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలని సి.ఐ సూర్యనారాయణ సూచించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని తెలపడం జరిగింది.

## అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం కీలకం - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 19**

క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఈ విషయంలో ఎంపీడీవోలు ప్రధాన పాత్ర పోషించాలని ఆమె చెప్పారు. ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏపీఎంలు, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్. శాఖల ఏ.ఈ.ఈ. లతో సోమవారం తన క్యాంపు కార్యాలయం నుంచి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాల్సిన ప్రధాన బాధ్యత ఎంపీడీవోలదే అన్నారు. అందుకే డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్డిఏ, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులపై ప్రతి బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సమావేశ మినిట్స్ వివరాలను తనకు పంపించాలన్నారు. ఎంపీడీవో ప్రతివారం నాలుగు సచివాలయాలను తనిఖీ చేయాలని కలెక్టర్ నిర్దేశించారు. పంచాయతీ కార్యదర్శులను రేషనలైజ్ చేయాలని, క్లాప్ మిత్రాలకు జీతాల సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కాగా, తమ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ వర్షాలు కురుస్తున్నందున పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాలో ఏమాత్రమూ నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి కూడా ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున ఈ మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్న ప్రస్తుత వాతావరణ పరిస్థితులను వినియోగించుకోవాలన్నారు. నీటి సంరక్షణ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయటంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలాఖరులోగా ఇంకుడుగుంతలు అన్నింటినీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్ , డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. బాల శంకరరావు, డిఆర్డిఏ పి.డి.నారాయణ, పంచాయతీరాజ్ ఎస్.ఈ. నిషాద్, డి.ఎల్.డి.వో.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు సైబర్ క్రైమ్ మరియు సైబర్ క్రైమ్ లోన్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు





**దొనకొండ ఆగస్టు 19 పెన్ పవర్**

మండలంలోని పోలేపల్లి పంచాయతీలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బాల బాలికలకు సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ క్రైమ్ లోన్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లోన్ అమౌంట్ అవసరం ఉండి ఏ విధమైన తాకట్టు పెట్టలేని వారు ఈ సైబర్ ఫ్రాడ్ లోన్స్ కి ఎక్కువ గురవుతున్నారు. అనగా ఆండ్రాయిడ్ ఫోన్లోని ప్లే స్టోర్ లో నుండి తెలియని లింకు క్లిక్ చేయడం ద్వారా యాప్ ఇన్స్టాల్ చేసుకుని అక్కడ అడిగిన తమ యొక్క వ్యక్తిగత సమాచారం మొత్తం అనగా జీతం ఎంత ,ఆధార్ కార్డు నెంబర్, పాన్ కార్డు నెంబర్ ,బ్యాంక్ అకౌంట్ నెంబర్, సెల్ఫీ మరియు కెమెరా యాక్సెస్ గ్యాలరీ యాక్సెస్ కాంటాక్ట్ నెంబర్స్ వంటి అన్ని ముఖ్యమైన సమాచారాన్ని ఇచ్చేస్తున్నారు .ఈ ఇన్ఫర్మేషన్ తీసుకున్న వాళ్లు లోన్ ఇచ్చిన అమౌంట్ వడ్డీతో సహా పూర్తిగా వచ్చిన కూడా ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బుల కోసం లోన్ తీసుకున్న వ్యక్తిని అనేక రకాలుగా వేధిస్తున్నారు. అనగా ఆ వ్యక్తి యొక్క కాంటాక్ట్స్ నెంబర్స్ అందరికీ వీరి పేరు మీద వీరి ఫోన్ నెంబర్ నుండి అశ్లీల చిత్రాలు మాటలు అశ్లీల ప్రచురణాలు పంపడంతోపాటు వీరి యొక్క గౌరవం భంగం పరిచే విధంగా వీరిని దొంగల గాను రేపిస్టులుగాను శాడిస్టులు గాని భయంకరమైన రోగస్తులుగాను ఇతని గురించి సందేశాన్ని అందరికీ పంపిస్తున్నారు వ్యక్తి మొబైల్ స్విచ్ ఆఫ్ చేసి పెట్టుకున్నప్పటికీ ఈ సైబర్ నేరగాళ్లు సందేశాలు పంపించడం ఆపటం లేదు కనుక తెలియని యాప్స్ ఇన్స్టాల్ చేసుకునే ముందు మరియు మన వ్యక్తిగత సమాచారం ఇచ్చే ముందు ఎంతో జాగ్రత్తగా ఉండాలి మరియు ఇలాంటి నేరాలు పాల్పడితే వారి కి రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు మరియు బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాలకు వచ్చే విద్యార్థులను విద్యార్థులు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలని చెప్పడం జరిగింది అనంతరం పాఠశాల సిబ్బందికి శక్తి యాప్ గురించి మరియు అదే విధంగా పనిచేస్తుంది ఆపద సమయంలో అది ఏ విధంగా ఉపయోగపడుతుంది ఈ యాప్ లో ఉండే సమగ్రత సమాచారం గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఆదిమూలపు ప్రభుదాస్ పాఠశాల సిబ్బంది ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

## ఒంగోలు మెడికల్ కాలేజీలో రండి.. టీ తాగుతూ మాట్లాడుకుందాం




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 19**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం మంగళవారం ఒంగోలులోని మెడికల్ కాలేజీ నందు ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, కోశాధికారి రంగారెడ్డి, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, ప్రసన్న, ఏసురత్నం, శ్రీనివాసులు, అంకబాబు లతోపాటు మెడికల్ కళాశాల ఉద్యోగులు విజయ లక్ష్మి, శ్రీనివాస యాదవ్, బాబురావు ,రాజేష్, కార్తీక్, దినకర్, ప్రభావతి, చాందిని ,రమేష్ బాబు, లావణ్య, పద్మలత, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలి

**వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి**



**త్రిపురాంతకం పెన్ పవర్ ఆగస్టు 19**

త్రిపురాంతకం మండలంలోని వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి సోమవారం నాడు నడిగడ్డ, త్రిపురాంతకం గ్రామంలో నీ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయటం జరిగింది, యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినట్లయితే, అధిక ధరలకు ఎరువుల అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రంలో రైతులకు అందుబాటులో యూరియాని అందుబాటులో ఉంచామని రైతుల అవసరాల కావలసిన మేరకు తెప్పించి అందుబాటులో ఉంచుతామని తెలియజేయసినారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 19**

విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన బుధవారం డి 3 సెక్షన్ పరిధిలో చెన్నకేశవమాన్యం, సోనియాగాంధీ నగర్, రెవెన్యూ కాలనీ, ఎన్ టి ఆర్ పార్క్ , సుజాత నగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# పంటలు వేసిన రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి









**అర్ధవీడు, పెన్ పవర్ , ఆగస్టు 19**

పాపినేనిపల్లి మరియు చీమలేటిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లి మరియు చీమలేటిపల్లి గ్రామాలలో పొలంపిస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి శివంగప్రసాద్ మాట్లాడుతూ మండలంలో గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి పంటలు వేసినటువంటి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పత్తి పంట వేసిన రైతులతో మాట్లాడి ఇప్పుడు పడుతున్నటువంటి వర్షాలకు ఎంత మేరకు నష్టం వాటిల్లుతుందని రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకమునకు అర్జీలు సమర్పించుటకు ఈనెల 20వ తేదీతో గడువు ఉందని తెలియజేశారు. అదేవిధంగా పంటల వారి వివరాలను సేకరించాలని గ్రామ సహాయ వ్యవసాయ అధికారి ప్రసంగికి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఐలు రబ్బాని ప్రసంగి మరియు వెటర్నరీ అసిస్టెంట్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 19**

వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐపి మహేష్ అన్నారు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరితో సమావేశంలో ఎస్ఐ వి.మహేష్ మాట్లాడుతూ. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండపాలు, పందిళ్ల ఏర్పాటు కోసం తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసిన మండపాల వద్ద భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. మండపాల స్థలాల దగ్గర వివాదాలు జరగకుండా చూడాలని తెలిపారు అలాగే జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు నూతనంగా ఒక యాప్ నీ కూడా ప్రవేశ పెట్టారన్నారు యాప్ లో కమిటి సభ్యుల వివరాలు నమోద్ చేసుకోవాలని నిమజ్జనం ఎప్పుడు అయితే అప్పుడు తేదీ నమోదు చేయాలని యాప్ పై పోలీస్ వారి నిఘ ఉంటుందని తెలిపారు.

## ఫొటోతో ఎన్నో మధుర జ్ఞాపకాలు సిఐ సుబ్బారావు





**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ ఆగస్టు 19**

గతంలోని ఎన్నో మధుర జ్ఞాపకాల్ని తనివితీరా వీక్షించుకునే అవకాశాన్ని ఇచ్చే తీపిగుర్తులు ఫొటోలని, అందుకనే మన జీవితంలో ఫొటోగ్రఫీ ఒక భాగంగా మారిందని మార్కాపురం సిఐ సుబ్బారావు అన్నరు. మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం వద్ద మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మార్కాపురం సిఐ సుబ్బారావు, ఎస్.ఐ లు సైదుబాబు, రాజమోహన్, అంకమరావులు ప్రారంభించారు. సిఐ, ఎస్.ఐ లు ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఫొటోగ్రాఫర్ అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. సీఐ సుబ్బారావు మాట్లాడుతూ ఒక క్షణం జరిగిన సంఘటన చిరకాలం గుర్తుండాలంటే అది ఫొటోతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ దొంత వెంకటేశ్వర్లు గౌడ్, గడ్డం నాగరాజు, బాబి, శివమణి, నారాయణరెడ్డి, గూటూరి సురేష్ కుమార్, శ్రీకాంత్, పుల్లారావు, శివ , హరి, శ్రీనివాస్ రెడ్డి, బద్రి, హిమామ, వెంకీ, చెన్నయ్య, రమేష్ పవన్, దిగి పర్తి రమేష్ భారీ సంఖ్యలో ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## అంబవరం పాఠశాల పదవ తరగతి టాపర్స్‌కు పురస్కారం

### విద్యార్థులకు మెడల్స్, స్టేషనరీ, నగదు బహుమతులు దాతలు చేయుత





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 19**

మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2025 టాపర్ విద్యార్థులకు మరియు పాఠశాలకు మంగళవారం చట్టా తిరుపతయ్య, ముదిరెడ్డి భాస్కర్ రెడ్డి, పి కృష్ణమూర్తి, గుంటి మడుగు కృష్ణంరాజు టాపర్లకు నగదు బహుమతులు, మెడల్స్ స్టేషనరీ తదితర బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధికంగా 547 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిన షేక్ మొబీనా కు 1967లో అదే పాఠశాలలో 10వ తరగతి టాపర్ గా నిలిచిన చట్టా తిరుపతయ్య తరపున ఓఎస్ఏ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు ప్రత్యేక బహుమానంగా 5,000 రూపాయలు , పాఠశాల పూర్వ విద్యార్థి ముదిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు నెల్లూరు పట్టణానికి చెందిన ఎస్.ఆర్.కె పాఠశాల అధినేత పి కృష్ణమూర్తి పాఠశాలలో 10వ తరగతి టాపర్ గా నిలిచిన విద్యార్థులకు దాదాపు 25,000 రూపాయల నగదు బహుమతులు మరియు పది మెడల్స్, విద్యార్థులు చదువులో బాగా రాణించి దస్తూరి అలవాటు చేసుకోవాలని ప్రోత్సాహించేందుకు పి కృష్ణమూర్తి అదనంగా 20 మెడల్స్, 100 పెన్నులు,1000 పేపర్లు అందజేశారు సైనిక పాఠశాలలకు ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ మరియు స్టడీ మెటీరియల్స్ లను పాఠశాల స్థల దాత రామరాజు కుమారుడు గుంటిమడుగు కృష్ణంరాజు పాఠశాల కోచ్ చాంద్ భాషా కు 10,000 రూపాయలు అందజేశారు అనంతరం వారు ఒక గంట పాటు విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, త్యాగనిరతి మార్గంలో ముందుకు సాగి,ఉన్నత స్థాయి లో రాణించాలని, విద్యతోపాటు, క్రమశిక్షణ పాటించాలని, పాఠశాలకు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ మహమ్మద్ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, లక్ష్యాల సాధనకు విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తుందని అభిప్రాయపడ్డారు అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయులు శాలువ తో సన్మానించి అభినందనలు తెలిపారు తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ మహమ్మద్ ను పూర్వ విద్యార్థులు శాలువ తో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పటిష్టమైన చర్యలు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 19,**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అధిష్టాన వర్గం అవసరమైన చర్యలు చేపడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా చెప్పారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని సైదా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అధిష్టాన వర్గం మండల పట్టణ కమిటీల ఏర్పాటు కోసం 25 మంది పరిశీలకులను నియమించడం జరిగిందన్నారు అలాగే నలుగురు సభ్యులతో జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు షర్మిలారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని సైదా చెప్పారు. ఈనెల 25వ తేదీ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, మండల, పట్టణ, నగర పార్టీ పరిశీలకులు, అధ్యక్షులు, జిల్లాకు చెందిన వివిధ అనుబంధ విభాగాల రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులతో పార్టీ సంస్థా గత ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు సైదా చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి గణేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, ఏపీ సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు సత్యేంద్ర బాబు, పలువురు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని సైదా చెప్పారు.

## ఖనిజ అక్రమ రవాణా పై చర్యలు తీసుకోవాలి – జిల్లా కలెక్టర్ ఆదేశం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 19**

ఖనిజ అక్రమ రవాణా మీద గట్టిగా చర్యలు తీసుకోవాలని, కొత్త ఖనిజ నిల్వల ప్రదేశాలను గుర్తించి తగు నివేదికలు ప్రభుత్వానికి సమర్పించాలని, ఖనిజాదాయ వృద్ధికి తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రకాశం జిల్లా గనులు, భూగర్భశాఖ విభాగం మీద కలెక్టర్ సమీక్షించారు. ఇసుకకు సంబంధించి రవాణాదారులను ఇసుక డిపో యజమానులు ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, దానిమీద క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి సమగ్రంగా విచారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారులు, టి. రాజ శేఖర్, ఏం. విష్ణువర్ధన్, బి. రామచంద్ర , ఇతర గనులు, భూగర్భశాఖ అధికారులు పాల్గొన్నారు.





## ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం

### కూటమి ప్రభుత్వం మోసాలను ఇంటింటికి వెళ్లి వివరిద్దాం





**త్రిపురాంతకం పెన్ పవర్ ఆగస్టు 19**

త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి గ్రామంలో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమ నిర్వహించారు. ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ గొలమారి బాల కోటిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసం చేసి గెలిచిన తర్వాత రాష్ట్రంలో అక్రమాలు, అన్యాయాలు, అఘాయిత్యాలు అరెస్టులు పాలన చేస్తుందన్నారు.25 లక్షల మంది పేద ప్రజలకు పక్కా గృహాలు కట్టించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు. తల్లికి వందనం అంటూ అర్హులైన తల్లులకు పథకాలు ఇవ్వకుండా పంగనామాలు పెట్టారన్నారు. దీపం పథకంలో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్తే ఆ దీపం వెలగకుండానే ఆరిపోయిందని ఎద్దేవా చేశారు. పథకాలు పేరుతో అప్పులు, హామీలు పేరుతో అప్పులు, అమరావతి పేరుతో అప్పులు మీద అప్పులు చేయడం, అప్పులకు వడ్డీలు కట్టడానికి మళ్ళీ అప్పులు చేయడం తెచ్చిన డబ్బు ఎక్కడ అంటే సమాధానం చెప్పకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా 100శాతం సంక్షేమ పథకాలు అమలు చేసిన గత ప్రభుత్వం కంటే ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా 52శాతం పైగా అప్పులు చేసి ఆడబ్బు ఏంచేస్తున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని నిలదీశారు. . కూటమి ప్రభుత్వం ఈవీఎంల ద్వారా అధికారంలోకి వచ్చారని ప్రజల హృదయాల్లో మాత్రం జగనన్నే ఉన్నారని అందుకే టీడీపీ కి భయం పట్టుకుని అధికారులను అడ్డుపెట్టి మన జనాలు రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టంచేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 8కి 8అసెంబ్లీ స్థానాలు వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.2014లో బాబు మోసాలు చూశామని, 2024లో కూడా బాబు మోసగాడని నిరూపణ అయ్యిందన్నారు. పవన్ కళ్యాణ్ మార్కాపురంలో నిర్వహించిన సభలో 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వంలో ఉంటామని చెప్పడమే జగనన్న అంటే వాళ్ళకు పట్టుకున్న భయాన్ని స్పష్టం చేస్తుందన్నారు. జగనన్నకు వస్తున్న ఆదరణ చూసి ఈవీఎంల ద్వారా అధికారంలోకి వచ్చిన కూటమికి ధడపట్టుకుందని చెప్పారు. మద్యం, ఇసుక, గ్రావెల్, రేషన్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని చెప్పారు. ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించాలని కూటమి నేతలకు హితవ పలికారు. క్యూఆర్ కోడ్ ను ప్రతి ఇంటికి చేర్చి చంద్రబాబు ఇచ్చిన హామీలు చేసిన మోసాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి ఎండగట్టాలని, పిలుపునిచ్చారు. తాను రాజకీయాల్లో ఉన్నంత కాలం జగనన్నతోనే ఉంటానని స్పష్టం చేశారు.చంద్రబాబు పేరు చెప్తే వెన్నుపోటు, మోసాలు, దుర్మార్గాలు గుర్తుకు వస్తాయని చెప్పారు. ఆనాటి రాజన్నను ఈనాటి జగనన్న పేరు చెప్తే ఫీజు రీఎంర్స్ మెంట్, ఆరోగ్య శ్రీలు, 108లు, 104లు, అమ్మవడి, దేశంలోనే ఎక్కడా లేని విధంగా గ్రామస్వరాజ్యం లో బాగంగా గ్రామగ్రామాన సచివాలయాలు గుర్తుకు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే రెడ్ బుక్ రాజ్యాంగం అరాచరికపాలనను గుర్తుకు తెస్తుందని మండి పడ్డారు. చంద్రబాబు మోసాలు గురించి చెప్పాలన్నా రాజన్న, జగనన్న సంక్షేమం అభివద్ధి కార్యక్రమాలు గురించి చెప్పాలన్నా ఒకరోజు సరిపోదని అన్నారు.ఈ కార్యక్రమంలో దూదేకుల సిద్దయ్య ఎంపీటీసీ, దార్ల ఏలియా సర్పంచి బద్దిగం వెంగల రెడ్డి మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ,దార్ల దేవయ్య, భవనం వెంకట రెడ్డి,కటికేల చిన్న వెంకటయ్య, బద్దిగం ముసలారెడ్డి, దూదేకుల కాసయ్య, దూదేకుల నాగంజి దార్ల రాజారావు, కొల్లి శ్రీనివాస రెడ్డి, తప్పేట్ల వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ గ్యారేజ్ బురదమయం, జారిపడి గాయాల పాలౌతున్న ఉద్యోగులు

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 19**

గిద్దలూరు ఆర్టీసీ గ్యారేజీలో సోమవారం సాయంత్రం జారిపడి వీరమ్మ అనే కండక్టర్ తీవ్రంగా గాయపడింది. ఆమెకు కుడికాలు విరగడంతో ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గత రెండు ,మూడు రోజులుగా కురుస్తున్న వార్షాలకు గ్యారేజీలో ఏర్పడిన బురద వల్ల పలువురు ఆర్టీసీ ఉద్యోగులు జారిపడి గాయ పడినట్లుగా ఉద్యోగులు అసహనం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యో గులు గాయపడుతున్న గ్యారేజ్ ప్రాం తాన్ని ఉన్నతా ధికారులు మరమ్మ తులు చేయలేదని ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు పట్టించుకుని సమస్య పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.



## డిజిటల్ మైక్రో క్రెడిట్ ప్లాన్స్‌ను ఆమోదించాలి

### – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 19**



డిజిటల్ మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ను త్వరగా ఆమోదించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బ్యాంకర్లకు సూచించారు. డిఆర్డిఏ లోని పొదుపు సంఘాల మహిళలకు రుణాల మంజూరు పై మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని పరిస్థితిని డిఆర్డిఏ పిడి నారాయణ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. పొదుపు సంఘాల మహిళలు రుణాలను తిరిగి చెల్లించడంలో చురుకుగా ఉన్నారని ఆయన తెలిపారు. గతంలో వీరికి రుణాలు మంజూరు చేయడానికి గ్రూపులోని సభ్యులందరూ సంతకాలు చేసిన పత్రాలను బ్యాంకులకు సమర్పించే వారని చెప్పారు. ఇప్పుడు బయోమెట్రిక్ వేలిముద్ర వేయటం ద్వారా గ్రూపు సభ్యులు తమ అంగీకారం తెలుపుతున్నారని వివరించారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ను బ్యాంకులు ఆమోదించటంలో కొంత జాప్యం జరుగుతున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో ఏమైనా మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఎడిట్ ఆప్షన్ ను వచ్చే నెలలో ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ను బ్యాంకర్లు ఆమోదిస్తే ఎంత మొత్తంలో పొదుపు సంఘాలకు రుణాలు అవసరమో ఒక అవగాహన వస్తుందని పీడీ చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరగా ఈ తాత్కాలిక డిజిటల్ అప్రూవల్స్ ను ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయాల్లో బ్రాంచ్ మేనేజర్లకు అవగాహన కల్పించేలా గురు, శుక్రవారాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. బ్యాంకర్లకు ఏపీఎంలు కూడా అందుబాటులో ఉండేలా చూడాలని పీ.డీ.ని ఆమె ఆదేశించారు. మైక్రో క్రెడిట్ ప్లాన్స్ ను ఆమోదించడములో జిల్లా స్థానం మెరుగ్గా ఉండాలని ఆమె అన్నారు. అంతేకాకుండా డ్వాక్రా సంఘాల మహిళలు చేస్తున్న పొదుపు డబ్బులలో 75% ఫిక్స్ డిపాజిటివ్ చేయాలని, మిగతా 25 శాతం డబ్బులను అంతర్గత రుణాలకు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. పది రోజులలో ఈ మేరకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం. రమేష్, బ్యాంకుల రీజినల్ మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## కరేడు, అలగాయపాలెం సచివాలయాలలో ఆకస్మిక తనిఖీలు

**ఉలవపాడు పెన్ పవర్, ఆగస్టు 19**

ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల పనితీరును, సమయపాలనను పరిశీలించేందుకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని కరేడు, అలగాయపాలెం గ్రామ సచివాలయాలను మంగళవారం ఆయన అకస్మాత్తుగా సందర్శించారు.ప్రజాసేవలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను హెచ్చరించారు.ఎమ్మెల్యే సచివాలయంలో అటెండెన్స్, మూవ్‌మెంట్ రిజిస్టర్ లను పరిశీలించారు. విధులకు ఎంతమంది హాజరయ్యారు, అనుమతి లేకుండా బయటకు వెళ్లిన సిబ్బంది ఎవరు అనే వివరాలను క్షుణ్ణంగా ఆరా తీశారు. విధుల్లో లేని సిబ్బంది ఎక్కడికి వెళ్లారనే దానిపై అక్కడికక్కడే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం అక్కడికి వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడి, సచివాలయంలో అందుతున్న సేవల గురించి, సిబ్బంది పనితీరు గురించి



అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉలవపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని వెళ్లారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, వివిధ



సమస్యలపై వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడారు. వీలైనంత త్వరగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు..

# తైక్వాండో పోటీలలో సత్తా చాటిన ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు

### అభినందించిన ఎమ్మెల్యే



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 19**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఇటీవల విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో జరిగిన 10వ ఓపెన్ తైక్వాండో జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించారు. జె.రష్మీ, జె.కీర్తన, సుఫియాన్ లు గోల్డ్ మెడల్ సాధించగా.. అఫ్రాన్ సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను నిన్న స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు దేహదారుఢ్యం పెంచే ఇతర విషయాలపై కూడా శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తైక్వాండో మాస్టర్ సలాం,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రైబల్ ఫోటో ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్న సూర్య ప్రకాష్




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 19**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతిక కమిషన్ సహకారంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ఐ.ఐ.పి.సి) మరియు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పాయ్) వారు ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా 2025 సంవత్సరానికి గాను ట్రైబల్ ఫోటో ఆఫ్ ది ఇయర్ అవార్డును మండలంలోని మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సూర్య ప్రకాశ రావు అందుకున్నారు.విజయవాడ లోని బాలోత్సావ్ భవన్ లో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం మరియు ప్రపంచ గిరిజన దినోత్సవం వేడుక కార్యక్రమం లో ఈ అవార్డు ను కార్యక్రమ ముఖ్య అతిథి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ,పాయ్ వైస్ ప్రసిడెంట్ డాక్టర్ కొంపల్లి సుందర్,ఫోటోగ్రఫీ అకాడమీ అఫ్ ఇండియా వ్యవస్థాపక చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి,డా.అవనిగడ్డ ఎమ్మెల్యే మాజీ డిప్యుటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్,మాజీ ఎంపీ డా.గోకరాజు గంగరాజు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు సీఈఓ ఆర్.మల్లిఖార్జునరావు అందచేశారు. ఈకార్యక్రమంలో ఫోటోగ్రఫీ అకాడమీ అఫ్ ఇండియా అధ్యక్షుడు గొల్ల నారాయణరావు,వెంకటరమణ,ఉపాధ్యక్షులు డాక్టర్ కొంపల్లి సుందర్, వివిధ రాష్టాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి

**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 19**

కొండపి సిఐ పొన్నలూరు ఎస్సై పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నలూరు గ్రామం, నాగిరెడ్డి పాలెం గ్రామం వెంకుపాలెం గ్రామాలలో రాబోవు వినాయక చవితి పండుగ మహోత్సవంనకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కొండపి సి ఐ సోమశేఖర్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా జరుగు ఊరేగింపుల విషయంలో వినాయకుని మండపాల వద్ద ఉన్న కమిటీ సభ్యులకు మండపాల వద్ద పాటించవలసిన జాగ్రత్తల గురించి తగు సూచనలు సలహాలును వివరించారు. ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై కె అనూక్ గ్రామస్తులు పాల్గొన్నారు.





# మొక్కుబడిగా పొలం పిలుస్తోంది కార్యక్రమం

## పొలం పిలుస్తుంది అధికారులు రావట్లేదు



**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 14 :**

మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మొక్కుబడి తంతుగా సాగుతుంది.రైతులకు అధిక ప్రయోజనం కల్పించే కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు డుమ్మా కొడుతున్నారు.రైతు పిలిస్తే స్పందించాలి సమస్య చెబితే పరిష్కరించాలి ఇదే ప్రభుత్వ పొలం పిలుస్తోంది కార్యక్రమం లక్ష్యం.కానీ కొనకనమిట్ల మండలంలో మాత్రం ఈ కార్యక్రమం అందుకు వ్యతిరేకంగా సాగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏఓ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతు సేవా కేంద్రాల్లో నామ మాత్రంగా అవగాహన సదస్సులు నిర్వహించి కార్యక్రమాన్ని మమ అనిపిస్తుండడంపై రైతులు పెదవి విరుస్తున్నారు.

**హాజరు కాని అధికారులు**

వ్యవసాయశాఖతో పాటు సెరి కల్చర్,హార్టీకల్చర్,వెటర్నరీ అధికారులతో పాటు రైతు మిత్రా సంఘాలు,భూసార పరిరక్షణ సిబ్బంది తప్పనిసరిగా హాజరై సేద్యంలో కావాల్సిన సూచనలు,సలహాలు ముందస్తు ప్రణాళికలు ప్రభుత్వం అందించే పథకాలు రైతులకు తెలియచేయాలి.కానీ వ్యవసాయ శాఖ అధికారులు తప్ప మిగిలిన శాఖల అధికారులెవ్వరు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు.సస్యరక్షణ, విత్తన ఎంపిక,తెగుళ్ల నివారణ, మార్కెటింగ్ మార్గదర్శకాలు రైతులకు అందించాలి.కానీ ఈ సమావేశాల్లో వినిపించేది పాత మాటలే అది కూడా ఒకే శాఖ నుంచి మిగతా అధికారులు రావడమే లేదు అని రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు.

**ముందస్తు సమాచారం లేక వెలవెల**

పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించే ముందు రోజు గ్రామాల్లో దండోరా వేయించి రైతులకు తెలియచేయాలి.ముందుగా గ్రామాలలో తెలియచెయకపోవడంతో రైతులు తమ పనుల్లో నిమగ్నమై ఉంటున్నామని పలువురు రైతులు తెలియచేశారు.అధికారులు గ్రామానికి వెళ్లి కార్యక్రమానికి అందుబాటులో ఉన్న కొంతమందిని కూర్చోబెట్టి పొలం పిలుస్తోంది కార్యక్రమం పూర్తయ్యింది అన్నట్టుగా మొక్కుబడిగా కార్యక్రమం ముగించి ఫోటోలు దిగేసి తిరిగి వెళ్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

**సమాచారం అందుతోందా లేదా?**

ఇక అసలు ప్రశ్న ఏమిటంటే ఈ కార్యక్రమం గురించి ఇతర శాఖల అధికారులకు సమాచారం అందుతోందా? లేదా? నిజంగా సమాచారం అందితే వారు ఎందుకు రావడం లేదో తెలియచేయాలి.లేదంటే సమాచారం ఇవ్వకపోతే బాధ్యత ఎవరిదన్న ప్రశ్న రైతులలో మిన్నంటుతోంది.

**నీరుగారుతున్న లక్ష్యం**

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పలు శాఖల అధికారులతో, శాస్త్రవేత్తలతో ముఖా ముఖి కార్యక్రమాలను నిర్వహించి రైతులకు ఉన్న సందేహాలను నివృత్తిచెయ్యాలి.వారంలో ప్రతి మంగళ,బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంటలను పరిశీలించి సూచనలు చెయ్యాలి.రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.క్షేత్ర స్థాయిలో అనుకున్న రీతిలో ఈ కార్యక్రమం జరగడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.రబీ సీజన్ ముగించుకొని ఖరీఫ్ సీజన్లో షెడ్యూల్ కొనసాగుతున్నా సంబంధిత శాఖల అధికారులు రావడం లేదని అన్నదాతల ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.రైతు కోసం ఏర్పాటైన ఈ వేదికను ఇలా ఖాళీ కుర్చీలతో వదిలేయడం%లల% అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా అని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు.ప్రజా ధనంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సత్ఫలితాలు ఇవ్వడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మోసపు హామీలతో ప్రజలను నిండా ముంచిన కూటమి ప్రభుత్వం









**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 19**

మండలంలోని చిన్నగుడిపాడు కొత్తూరు గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న గుడిపాడు గ్రామంలో జరిగినటువంటి కార్యక్రమమునకు మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నో అబద్ధపు హామీలను ప్రజలకు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నింటినీ మరచి ప్రజలకు పథకాలను ఎగ్గొట్టే కార్యక్రమం చేపడుతుందని ఆయన దుయ్య బ ట్టారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసగించి ప్రజలకు వాటి ఫలాలను అందించకుండా ఇప్పటికే ఒక సంవత్సరకాలం ఎగ్గొట్టడం జరిగిందని అదేవిధంగా అరకొరగా పథకాలను అమలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ కూటమి మోసాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటి కార్యక్రమాన్ని చేపట్టి స్కానర్ ద్వారా ప్రతి కుటుంబానికి వెళ్లి వారికి అందినటువంటి ఫలాలు రావలసినటువంటి నిధుల గురించి వివరంగా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కనుక ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో ఉధృతంగా కొనసాగుతుందని ప్రజలను చైతన్యవంతులను చేసి కూటమి ప్రభుత్వ మోసాలను ఎండ కట్టాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లభనేని పవన్ కుమార్ గ్రీవెన్స్ సెల్ నియోజకవర్గం కన్వీనర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి వైయస్సార్ టి యు సి నియోజకవర్గ కన్వీనర్ షేక్ షేక్షావలి మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు రావికింది రామారావు మాజీ వైస్ ఎంపీపీ వై వెంకటేశ్వర రెడ్డి నాయకులు వడ్లమూడి రమణయ్య గాలి రెడ్డి ఆంజనేయులు బోడెయ్య నాగార్జున పలువురు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# పొదిలిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 19**

పొదిలిలో మంగళవారం నాడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పొదిలి పట్టణ శివారులోని సివి రామన్ బీఈడీ కాలేజీ లో పొదిలి తాలూకా ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ వై బాల ప్రసాద్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ ఓల్డ్ యూనియన్ నాయకులు శ్రీకాంత్, బాబు తో పాటు పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాలు చెందిన ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 19**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో శ్రావణ ఏకాదశి సందర్భంగా సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని ప్రధాన వీధుల్లో నగర సంకీర్తన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రావణ ఏకాదశి గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ఈ కార్యక్రమంలో నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నేలటూరి రమణారెడ్డి, రమణారెడ్డి, గ్రామ ధార్మిక సమితి సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# మార్కాపురం డిపో నుండి అదనపు బస్సులు నడపండి

### తర్లుపాడు సొసైటీ చైర్మన్ వెలుగు క్రాంతి కుమార్, జనసేన నాయకులు సిద్ధం కృష్ణ వేణి

**తర్లుపాడు పెన్ పవర్ ఆగస్టు 19**

మార్కాపురం నుండి తర్లుపాడు మీదుగా కంభం, మార్కాపురం నుండి తర్లుపాడు మీదుగా తాడివారిపల్లి గ్రామం కు అలాగే కనిగిరికి ఆధనంగా బస్సులు నడపాలని డిపో మేనేజర్ ను తర్లుపాడు సొసైటీ చైర్మన్ వెలుగు క్రాంతి కుమార్ , జనసేన నాయకులు సిద్ధం కృష్ణ వేణి కోరారు. మంగళవారం మార్కాపురం డిపో డియం నరసింహులు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో చెన్నారెడ్డి పల్లి, కంభం కు చాలా సర్వీసులు నడిపేవారని ఆసర్వీసులను నిలిపివేయడం తో ప్రజలు అసౌకర్యం కలుగుతుంది అని అన్నారు. అదనపు బస్సు సర్వీసులు నడిపేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మిర్యాల వాసవి ప్రియ, గంజరపల్లి మహేష్, పఠాన్ కరీముల్లా, గుంటు మోషే, కొండెబోయిన సునీల్, ముచ్చా సురేష్, వన్నెబోయిన వెంకటేష్,సయ్యద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## సమయానికిరాని వికృతమాల
# సచివాలయ సిబ్బంది...

### వెనుతిరిగి వెళుతున్న అర్జీ దార్లు..



**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 19 :** వికృతమాల సచివాలయ సెకరెటరీ డిజిటల్ అసిస్టెంట్ పశువుల డాక్టర్ సమయానికి వీళ్లు రావాలంటే 11:30 కు వస్తారు, ఏదైనా సర్టిఫికెట్లు పెన్షన్స్ వగైరా వగైరా పనుల కోసం వచ్చిన గ్రామస్తులు పై అధికారులకోసం పడి కాపులు కాయాల్సిందే కానీ పనులు కోసం పోయిన గ్రామస్తులు వాళ్ళ ఆశ్ర.ఇస్తే రాజకీయ నాయకుల పర్మిషన్ కావాలి వాళ్లు ఫోన్ చేస్తేనే పనులు చేసి పెడతాం అని చెబుతున్నారు, కాని గ్రామస్తులు ఏం చేయాలో తెలియక రోజు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు, దయవుంచి పై అధికారులు ఈ సచివాలయం మీద దృష్టి సారించి పై అధికారులు మండలించి కరెక్ట్ టైమింగ్కు వచ్చి వచ్చిన గ్రామస్తులకు పనులు సకాలంలో చేసి పెట్టవలసిందిగా వారికి జారీ చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నాం.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# ప్రాణం పోసే వైద్య సిబ్బంది లేక కడతేరిపోతున్న మూగజీవాలు...






**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 19**

తాము అధికారంలోకి వస్తే పాలనలోని లోపలను సవరించి సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానం చేసే పాలకులు తీరా గద్దెనెక్కినక చేసిన బాసలు మరి మరచి అందరూ ఆ తను పేలికలే అని పెదవి విరిచే పరిస్థితి తిరుపతి జిల్లాలోని పెళ్లకూరు మండలం పశు వైద్యశాల దుస్థితి చూస్తే ఎవరికైనా అర్థం కాక మానదు. మండలం మొత్తం 24 పంచాయతీలు ఉండగా ప్రధాన వైద్యశాలలుగా చెంబేడు, పునాబాక ఉప వైద్యశాలుగా కొత్తూరు,పాలచ్చురు,రోసనూరు కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. కొత్తూరు కేంద్రంగా సహ సంచాలకులు వైద్యుడిగా కొనసాగడంతో పాటు మొత్తం సెంటర్ల పర్యవేక్షణ బాధ్యతలను చూస్తున్నారు. చెంబేడు, పునాబాక కేంద్రాల్లో డాక్టర్, వెటర్ని అసిస్టెంట్, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ప్రస్తుతం సచివాలయంలో ఉన్న సిబ్బందితో ప్రథమ చికిత్సతో నెట్టుకొస్తున్నారు. ఆపరేషన్ లాంటి అత్యవసర పరిస్థితుల్లో సహ సంచాలకులు వెళ్లి వైద్యం చేయాల్సిన పరిస్థితి చెంబెడులో పశువైద్య కేంద్రంలో రెండు సంవత్సరాలుగా వైద్యుడు లేకుండా పశువైద్యశాల కొనసాగించాల్సిన పరిస్థితి గతంలో రామకృష్ణారెడ్డి అనే డాక్టర్ ని నియమిస్తే కేవలం నాలుగు రోజులు ఉండి %జుఆఉఈజు% డిప్యూటేషన్ మీద వెళ్ళిపోయాడు. తరువాత కె.వి.పురం నుండి వచ్చిన గుణశేఖర్ అనే డాక్టర్ ఆరు నెలల తర్వాత అనారోగ్య కారణాలతో వెళ్లిపోయాడు. మరలా వరదయ్యపాలెం నుండి వచ్చిన హరీష్ మణికంఠ అనే డాక్టర్ రెండు నెలలు కొనసాగి వెళ్లిపోయారు. 2024 జూన్ లో వచ్చిన శరత్ చంద్ర రెడ్డి చార్జ్ తీసుకోకుండానే వెళ్లిపోవడంతో పర్మినెంట్ డాక్టర్ లేక చెంబేడు కేంద్రంగా ఉన్న అర్థ మాల, ఆర్లపాడు, చెన్నప్ప నాయుడుపేట తదితర గ్రామాల ప్రజలు పశువైద్యానికి నోచుకోలేక నానా ఇబ్బందులు పడ్డా మూగజీవాల ప్రాణాలను రక్షించుకోలేక ఉన్నారు. పునాబాక పశువైద్య కేంద్రంలోపశు వైద్య సిబ్బందిలేకపోవడం తో చుట్టూ గ్రామాలు కూడా పై పరిస్థితిని ఎదుర్కొంటున్నాము. అని, రైతులు వాపోతున్నారు. పాలచ్చురు లో కూడా పశు వైద్య సిబ్బంది లేరు ఉన్నత అధికారులు కూడా కన్నెత్తి చూసే పరిస్థితి కూడా లేదని రైతుల తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. పశు గణన చూస్తే ఆవులు 6,134, గేదెలు 12,45, గొర్రెలు 31,811, మేకలు 17,525, కోళ్లు 20,000 ఇవి కాకుండా మోదుగులపాలెంలో 55,000 కోళ్లు గల కోళ్ల ఫారం ఉంది. వీటన్నింటికీ ప్రస్తుతం ఉన్న సిబ్బంది ఏమాత్రం సరిపోవడం లేదు. ఇక్కడ విషయాలు అన్ని అధికారులకు, పాలకులకు తెలిసినా ఎవరు పట్టించుకోకపోవడంతో గతంలో ఇక్కడ విచిత్రమైన పరిస్థితులు తలెత్తిన ఉన్నతాధికారుల పరివేక్షణ లేదు అనేదానికి పునాబాక కేంద్రంలో గతంలో డాక్టర్ సాయి భవాని పనిచేస్తూ పశ్చిమగోదావరి జిల్లాకి డిప్యూటేషన్ మీద వెళ్లి ఇక్కడి రెండు సంవత్సరాలు జీతం తీసుకోవడం విశేషం చివరికి ప్రస్తుతం ఉన్న సహ సంచాలకులు జోక్యం చేసుకొని మీరు ఖాళీ చేస్తే మరొకరు వస్తారని చెప్పడంతో ఆమె ఇక్కడ నుండి బదిలీ చేసుకొని వెళ్ళిపోయింది. ఇలాంటి పరిస్థితులు కొనసాగుతుండంతో వర్షాకాలం వస్తున్న ఈ సమయంలో అంటువ్యాధులు పశువులకి,జీవాలకి ఎక్కువగా తలెత్తే పరిస్థితులు ఉన్నాయి. గ్రామాల్లో దండోరా వేయించి శిబిరాలను నిర్వహించి వైద్యం చేయవలసి ఉండగా చాలీచాలని సిబ్బందితో మూగజీవాలు కడతేరిపోతున్నాయి. పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తాము. అని పాలకులు బిరాలు పలుకుతున్న. అది మాటల గారడి తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని మండల ప్రజలు అంటున్నారు. పశువులకు ప్రభుత్వం నుండి అందే సబ్సిడీ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించే వాళ్లు కూడా లేకపోవడంతో ఉన్న పశు పోషకులు కూడా ప్రయోజనం పొందలేకపోతున్నారు. సబ్సిడీతో 450 రూపాయలుతో బస్తా దాన వస్తున్న అది సరైన అంతా స్థాయిలో పంపిణీ లేకపోవడంతో కేవలం కొద్దిమంది పలుకుబడి ఉన్న వారికి మాత్రమే అందుతుంది. గర్భధారణ ఇంజక్షన్ సాధారణ రకం 40 రూపాయలు, పెయా దూడలు కలగడానికి వేసే ఇంజక్షన్ 150 రూపాయలు ఉన్న గ్రామ సచివాలయలలో వెటర్ని అసిస్టెంట్లు కూడా పశు పోషకులకు తెలియపరచకపోవడంతో పశుపోషకులు ఏమాత్రం ప్రయోజనం పొందలేకపోతున్నారు. సిబ్బందిని సరైన రీతిలో ప్రభుత్వం నియమిస్తే సమస్యలన్నిటికీ పరిష్కారం దొరుకుతుందని ప్రజలు భావిస్తున్నారు. అయితే ప్రజాప్రతినిధులు సంబంధిత ఉన్నత అధికారులు ఏ మాత్రం దృష్టి పెడతారో వేచి చూడాలి....



**శ్రీపురం. ముని రాజా ( చెంబేడు గ్రామం)**

నాకు 15 గేదెలు ఉన్నాయి. పశుపోషణతో జీవనాధారం చెంబేడు కేంద్రంగా ఉన్న పశు వైద్యశాలకు డాక్టర్ సిబ్బంది లేక అనేక ఇబ్బందులు పడుతున్నాము. కేవలం సచివాలయంలో ఉన్న వెటర్నటీ అసిస్టెంట్ తో చిన్నపాటి రోగాలు వస్తే నయం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ కేసులు వచ్చినప్పుడు సరైన సమయానికి సరైన వైద్యుడు లేక మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. దానిమీద ఆధారపడి బతికే మాలాంటి వాళ్ళకి ఇబ్బందికరం కాబట్టి ప్రభుత్వం వెంటనే వైద్య సిబ్బందిని నియమించాలని కోరుకుంటున్నాం.



**పెళ్లకూరు. వెంకటరమణయ్య (రావులపాడు గ్రామం)**

నేను ప్రతి సంవత్సరం 100 జీవాలను మేపుతూ ఉంటాను. ఇవే మాకు కుటుంబ జీవనాధారం వర్షాలు రావడంతో కొత్తగా పచ్చిక ఏర్పడడంతో రోగాలు విజృంభిస్తున్నాయి. ఇక్కడ సరైన వైద్య సిబ్బంది. మందులు లేక చనిపోతాయేమో అని ముందుగా అమ్ముకోవాల్సిన పరిస్థితి దీంతో కొంత ఆదాయం కోల్పోయాను. కాబట్టి సరైన డాక్టరు అందుబాటులో ఉండాలి. మందులు అందుబాటులో ఉండాలి.



**పాదర్తి. కృష్ణారెడ్డి (చిల్లకూరు గ్రామం)**

వైద్య సిబ్బంది లేని కారణంగా సరైన సమయంలో వైద్యం అందక ఒక లక్ష రూపాయలు విలువ చేసే రెండు గేదులు, ఒక ఆవు, 8 దూడలు ఒకే ఏడాది లో కోల్పోవడం జరిగింది. మా చిల్లకూరు గ్రామాన్ని దూర ప్రాంతంలో ఉన్న పునాబాక కేంద్రంలో కలిపి ఉన్నారు. అలా కాకుండా దగ్గరలో ఉన్న కొత్తూరు సబ్ సెంటర్లో కలపాలి. మండల కేంద్రం కనుక ప్రధాన కేంద్రంగా చేసి అన్ని అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలి.

### ఎమ్మెల్యే పై హత్యాయత్నానికి ప్రయత్నించిన
# మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలి

**అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ.**

**సూత్రధారులు, పాత్రధారులను వెంటనే అరెస్ట్ చేయాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట బైటాయించిన కూటమి నేతలు.**











**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 19**

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. టిడిపి నేతల నిరసన కార్యక్రమంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి అన్నవరం క్వారీ వద్దకు వస్తున్నారన్న సమాచారం అందుకొని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించారని తెలిపారు. మారణాయుధాలతో దాడి చేయాలని, డ్రోన్ల సహాయంతో ఎమ్మెల్యే ని కనిపెట్టాలని కుట్ర పన్నడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే కార్యక్రమం మారిపోవడం, క్వారీకి



వెళ్లక పోయేసరికి ప్రమాదం తప్పిందని, అక్కడ ఉన్న సిబ్బందిపై దాడికి దిగడం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మాజీ ఎమ్మెల్యే అనుచర్ల చేతిలోని మారణాయుధాలను, వారి అనుచరులు కొంతమందిని అదుపులో తీసుకోవటం జరిగిందని తెలిపారు. నిందితులు కొంతమంది మాత్రమే దొరకటం జరిగిందని, మరి కొంతమంది పారిపోవటం జరిగిందని తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని, అలాగే ఈ ఘటతో ప్రమేయం ఉన్న వారి అనుచరుల మొత్తాన్ని అరెస్ట్ చేయాలన్నారు. ప్రశాంతమైన కావలిని హత్యా రాజకీయాలకు నిలయం చేస్తారా? అంటూ రెక్కీ ఘటనపై టీడీపీ నేతలు భగ్గుమన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి హింసాత్మక, విధ్వంసక ఆలోచనలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరమంటు ఆయన ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మహాజన సైన్యం సురేంద్ర, పెద్ద ఎత్తున తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మా గోడు వినిపించుకోండి
# మహాప్రభో

**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ఆగస్టు 19 :**

ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామ పంచాయతీలు మిల్లి వీధి నడివీధి కడ వీధి గత ఒకే 2 నెలలగా వర్షపనీరు ఎటు పోలేని స్థితిలో రోడ్డుపైనే నిల్వ ఉన్నవి అవి మగ్గి పురుగులు పట్టి రంగు మారిన నీళ్లలో పోతు నా జనాలు జ్వరాలు జలుబులు దగ్గులతో బాధపడుతున్న చిన్నపిల్లలు పెద్దలు కానీ ఈ నీటి గురించి శాశ్వత పరిష్కారం చూపమని అధికారులను ఎంత విన్నవించుకున్న వాళ్ళ స్పందన లేనేలేదు చేస్తాం చూస్తాం మేమేం చేయలేం మీరం దరూ కలుసుకొని మీరే మాట్లాడుకొని చేసుకోండి సెక్రటరీ వస్తాడు చేస్తాడు అంటున్నారే కానీ పై అధికారులు ఎవరూ దీని గురించి స్పందించడం లేదు సెక్రెటరీ ఒక్కరి వల్ల కావటం లేదు అతనికి ఎవరో సహకరించడం లేదు దానికి సంబంధిత అధికారులు వచ్చి ఆ నీళ్లు ఎలా పోవాలని అంచనాలు వేయవలసిన ఆర్డబ్ల్యూ ఎస్ ఇంజనీర్లు అధికారులు రావటం లేదు మాకు ఇప్పటికైనా స్పందించి మా సమస్య పరిష్కరించండి అని ఈవో పీఆర్డీకి ఎమ్మార్వో వినతి పత్రాలు సమర్పించిన బండారుపల్లి గ్రామస్తులు అయినా గాని స్పందన లేదు ఎమ్మార్వో ,మాత్రం స్పందించి మండల సర్వే ని పంపించి గ్రామ స్థలాలు ఉన్న చోటు చూసి ఆ నీళ్లనుఅలా పంపించేసే విధంగా చూస్తామని స్పందించినారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఇది పెద్ద సమస్య సెక్రెటరీ వల్ల అయ్యేది కాదు మండల అధికారులు వచ్చి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్న గ్రామస్తులు.







# ఎమ్మెల్యే పై హత్యాయత్నం

## సూత్రధారులు, పాత్రధారులను వెంటనే అరెస్ట్ చేయాలి.

## అంబేద్కర్ విగ్రహం వద్ద బోగోలు మండల టిడిపి నాయకులు నిరసన.

**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 19**

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. బోగోలు మండలంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి అన్నవరం క్వారీ వద్దకు వస్తున్నారన్న సమాచారం అందుకొని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించారని తెలిపారు. మారణాయుధాలతో దాడి చేయాలని, డ్రోన్ల సహాయంతో ఎమ్మెల్యే ని కనిపెట్టాలని కుట్ర పన్నడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే కార్యక్రమం మారిపోవడం, క్వారీకి వెళ్లక పోయేసరికి ప్రమాదం తప్పిందని, అక్కడ ఉన్న సిబ్బందిపై దాడికి దిగడం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మాజీ ఎమ్మెల్యే అనుచర్ల చేతిలోని మారణాయుధాలను, వారి అనుచరులు కొంతమందిని అదుపులో తీసుకోవటం జరిగిందని తెలిపారు.





నిందితులు కొంతమంది మాత్రమే దొరకటం జరిగిందని, మరి కొంతమంది పారిపోవటం జరిగిందని తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని, అలాగే ఈ ఘటతో ప్రమేయం ఉన్న వారి అనుచరుల మొత్తాన్ని అరెస్ట్ చేయాలన్నారు. ప్రశాంతమైన కావలిని హత్యా రాజకీయాలకు నిలయం చేస్తారా? అంటూ రెక్కీ ఘటనపై టీడీపీ నేతలు భగ్గుమన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి హింసాత్మక, విధ్వంసక ఆలోచనలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరమంటు ఆయన ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగులవరం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సుధీర్ బాబు బిజెపి జిల్లా నాయకులు నూకసాని శ్రీనివాసులు పులివెందుల గోవిందరాజులు టిడిపి సీనియర్ నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి కాంద్రం రఘురాం నాయుడు యువత నాయకులు గోచిపోతల సంజయ్ బోగిరి ప్రభాకర్ ఆది బంక ఫిలిప్ శివకోటయ్య చిలకా జానకి రామయ్య పుచ్చకాయల రమేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ ప్యానెల్ కంపెనీ ఉద్యోగస్థులు బాల్ బాడ్మింటన్ క్రీడాకారులు కు ప్రొచాహం





**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 19**

శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు కు కోచింగ్ జరుగుతున్నది. ఈ క్యాంపు నందు గ్రీన్ ప్యానెల్ కంపెనీ ఉద్యోగస్తులు (బాల సుధీర్, బాలాజీ క్యాంపుకు విచ్చేసి సీనియర్స్, మహిళలకు సబ్ జూనియర్స్ బాలికలకు క్రీడా దుస్తులు మరియు ఎంపిక సమయంలో కావాల్సిన సదుపాయాలు సౌకర్యాలను కల్పించారు, ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మరియు ఫిజికల్ డైరెక్టర్ నరసింహారావు చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి క్రాంతి కుమార్ మహేష్ వారి ఇరువురిని సత్కరించారు ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మా కంపెనీ నుంచి మా నుంచి క్రీడాకారులకు ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తామని క్రీడాకారులు ఉన్నత స్థాయిలో ఉండాలని రేపు జరగబోయే బాల్ బాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలలో లో మంచి ప్రతిభ చూపాలని క్రీడాకారులకు సూచించారు. మా నుంచి క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. మహిళలు క్రీడా విద్య ఉద్యోగ అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని క్రీడాకారులకు తెలుపుతూ మా ప్రోత్సాహం మీకు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.

## వినాయక విగ్రహ ఆర్గనైజర్స్ తో సమావేశం ఏర్పాటు చేసిన సీఐ సంగమేశ్వర రావు...

**పెళ్లకూరు ఎస్సై కే.నాగరాజు**





**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 19**

పెళ్లకూరు మండలంలో పలు గ్రామాలలో నిర్వహించే వినాయక విగ్రహ కమిటీకి చెందిన కొంతమంది నిర్వాహకులుతో సమావేశం ఏర్పాటు జరిగింది. వినాయక విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన నియమ నిబంధనలను ఆర్గనైజర్స్ కు సూచించారు. వినాయక విగ్రహాలకు తప్పనిసరి పర్మిషన్ తీసుకోవాలన్నారు. విగ్రహం పెట్టే స్థలం రోడ్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా పెట్టుకోవాలని సూచించారు. ఉత్సవ సమయంలో వెకిలి చేష్టలు లేకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలి. నిమగ్న సమయంలో మద్యం సేవించి బాణసంచా కలవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి పనులు చేస్తే కేసులకు గురవుతారని సూచించారు. ఎలాంటి గొడవలు లేకుండా పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించిన సీఐ సంగమేశ్వర రావు ఈ కార్యక్రమంలో ఎస్సైకే. నాగరాజు, కమిటీ మెంబర్స్, మరి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల పట్ల ప్రభుత్వ తీరు మారాలి....

### ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి -తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్







**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు19**

తిరుపతి జిల్లా వేమన విజ్ఞాన కేంద్ర నందు తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా రెండో మహాసభ అధ్యక్షులు బివి రమణయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు రాష్ట్ర నాయకులు సురేష్ సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం మరియు ప్రధాన కార్యదర్శి కందారపు మురళి గారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఆటో రంగం రక్షణకై డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం నిర్వహించిన యువగలం పాదయాత్ర సందర్భంగా ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో కార్మికులకు ప్రత్యక్ష సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, త్రాగునీరు టాయిలెట్ మౌలిక సౌకర్యాలను కలిగిన ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తామని ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్ ఆటో ఇన్సూరెన్స్ కల్పిస్తామని, పోలీసులు వేధింపులు లేకుండా చేస్తామని పోలీసులకు ఆటో డ్రైవర్లకు నుండి అపరాధ వసూలు చేయాలని టార్గెట్ ఇవ్వమని 13 లక్షల మందికి వాహన మిత్ర అమలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఎటువంటి నిబంధన లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కొత్త రేషన్ ఆధార్ కార్డులను ఇస్తామని పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని సబ్సిడీలో ఎలక్ట్రానిక్ ఆటోలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆటో స్టాండ్ లోనే చార్జింగ్ పాయింట్ లో ఏర్పాటు చేస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది తన హామీలు నెరవేర్చలేదు. ప్రైవేటు కంపెనీ యాపులు ఓల,ఉబర్ మరియు రాపిడ్ వలన ఆటో కార్మికుల సంపాదన కొల్లగొడుతున్నారు. వారిని నిలుపుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వమే ఒక యాప్ నిర్వహించాలని ఆటో మహాసభ డిమాండ్ చేసింది. కొత్త బి.ఎన్.ఎస్ చట్టంలోని 106 (1),(2) లను రద్దు చేయాలని జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ఆటో యూనియన్ నాయకులు నాయకులు తంజావూరు మురళి, కే లక్ష్మయ్య, వై కుమార్, బాదుల్లా, వాసు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర నగర అధ్యక్షులు టి సుబ్రమణ్యం, నగర ప్రధాన కార్యదర్శి ఎం మాధవ్, పి మునిరాజా, ఎస్ ముకుంద, మరియు కార్మికులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల సమస్యలపై పలు తీర్మానాలను చేయడం జరిగింది.

## అనకవోలులో గంగమ్మ తల్లి కుంభాభిషేకం...

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 19**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం అనకవోలు గ్రామం నందు శ్రీ గంగమ్మ అమ్మవారి కి కుంబాభిషేకం నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రామ ప్రజలు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది అమ్మవారి యొక్క కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ గ్రామస్తులపై ఉండాలని. అమ్మవారికి నైవేద్యాలు తీర్థప్రసాదాలు అమ్మవారికి సమర్పించడం జరిగింది. గ్రామ పెద్దలందరూ కలిసి ప్రతి సంవత్సరం కొంత కొంతగా అభివృద్ధి చేస్తూ గంగమ్మ వారి వేడుకలను ఇంకా ఘనంగా నిర్వహించేటట్టు గ్రామ పెద్దలు తెలియపరచడం జరిగింది గంగమ్మ తల్లి చల్లగా చూడాలని ఆమె కరుణ కృప కటాక్షాలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని ప్రజలందరూ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కావలి ఆర్టీసీ డిపోలో ఉద్యోగ అవకాశాలు

**డిపో మేనేజర్ ఆదినారాయణ**



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 19**

కావలి ఆర్టీసీ డిపో పరిధిలో ఉద్యోగం చేయుటకు ఆసక్తి గల హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ ఒక ప్రకటనలో కోరారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొంది 18 నెలలు పూర్తి అయ్యిన వారు మరియు డ్రైవింగ్ లైసెన్స్ కాలపరిమితిలో ఉన్నవారు అర్హులని అయన తెలిపారు. ఆసక్తి గల డ్రైవర్లు తమ యొక్క దరఖాస్తులను కావలి డిపో నందు శనివారం అనగా ఆగష్టు 23వ తేదీ లోపు అందజేయాలని , వివరాలకు బస్ స్టేషన్ మేనేజర్ ఫోన్ నెంబర్ 949-391-3989 ను సంప్రదించాలని డిపో మేనేజర్ ఆదినారాయణ పేర్కొన్నారు.

## 22 వ తేదీ జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి నరేంద్ర*



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 19**

విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ ఆగస్టు 22 వ తారీఖున విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే ఆగస్టు 22 శుక్రవారం జరగనున్న ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరం వీఆర్సీ గ్రౌండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు జరగనున్న భారీ ర్యాలీ లో కావలి పట్టణంలోని విద్యార్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కమిటీ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు వి అభిలాష్, కమిటీ సభ్యులు వెంకట బాలు, పి రాహుల్, వై జయంత్, పి వినీల్, తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో ఘనంగా 186వ ఫోటోగ్రఫీ దినోత్సవం

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 19**

నాయుడుపేట పట్టణంలో మంగళవారం 186వ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.ధర్మయ్య, చిగురాకుల శివకుమార్,స్థానిక ఫోటో స్టూడియో యజమానులు,ఫోటోగ్రఫీ కార్మికుల ఆధ్వర్యంలో 186 ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ మందిరం వద్ద నుండి ఫోటోగ్రాఫర్లు తమ ఐక్యతను చాటుతూ ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డి ఎస్ ఆర్ కళ్యాణమండపం లో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఫోటోగ్రాఫర్స్ డే సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లను గుర్తు చేసుకుని వారికి సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయుడుపేట లోని పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లకు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు వారి అనుభవాలను పంచుకుని నేటి తరం ఫోటోగ్రాఫర్లకు సూచనలు అందించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ గూడూరు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు పక్కా ఇల్లును నిర్మించి ఫోటోగ్రాఫర్స్ కాలనీ ఇవ్వాలని ఆ దిశగా ప్రభుత్వం చొరవ తీసుకునేలా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అడుగులు వేయాలని అందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యేని అధికారులను కలిసి వినతి పత్రం అందించి ఫోటోగ్రాఫర్లకు పక్క ఇల్లు సాధించేందుకు తన వంతుకృషి చేస్తానని, అందరూ ఫోటోగ్రాఫర్లు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాయల్ స్టూడియో చిగురాకుల శివకుమార్ అధ్యక్షత ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ జీకే డిజిటల్స్ గూడూరు కిరణ్ కుమార్, శివ స్టూడియో రవి, స్టార్ స్టూడియో జి ఆర్ బాబు ,కుమార్ స్టూడియో రాహుల్,ఎస్ వి స్టూడియో గోపీనాథ్ రెడ్డి,సిరి ఫోటో స్టూడియో అనిల్, స్థానిక ఫోటో స్టూడియో యజమానులు,ఫోటో స్టూడియో కార్మికులు పాల్గొన్నారు.

